## క్లుప్తంగా

### మానవత శాంతి ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, సభ్యులు

నల్లజర్ల: ప్రపంచ శాంతి కోరుతూ మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తూర్పుచోడవరంలో గురువారం శాంతి ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్‌లో మానవత జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకటసూర్యనారాయణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో సంస్థ సభ్యులతోపాటు విద్యార్థులు పాల్గొని నినాదాలు చేశారు. హైస్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. మండలశాఖ అధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, ఉపాధ్యక్షుడు ఝాన్సీ రాణి, గుత్తికొండ ప్రసాద్, భోగవల్లి వెంకటసుబ్బారావు, పాతూరి సత్యనారాయణ, గుళ్ళపూడి వెంకటరత్నం, గుత్తికొండ వరప్రసాద్, గన్నమని సుబ్బారావు, హెచ్‌ఎం జీఎస్‌వీ రవికుమార్, యస్.రాజేంద్రప్రసాద్, పల్లివెంకట అప్పారావు దొండపాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### 250 మందికి కంటి పరీక్షలు



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉండ్రాజవరం: వేలివెన్ను గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ 316జీ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు ప్రారంభించారు. పాలకొల్లు రాజవల్లి రాధా రమణి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 250 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. అందులో 120 మందికి కళ్లజోళ్లు అవసరం కాగా, 10 మంది ఆపరేషన్లకు రిఫర్ చేశారు. క్లబ్ అధ్యక్షుడు ఈడుపుగంటి వెంకట రామారావు, క్లబ్ స్పాన్సర్ బూరుగుపల్లి శ్రీనివాసరావు, కోడవలి రవికుమార్, బలభద్ర భాస్కరగుప్త, బండి వెంకటేశ్వరరావు, ఈర్పిన రామకృష్ణ పరమ హంస తదితరులు పాల్గొన్నారు.

### నేడు జిల్లా స్థాయి యోగా పోటీలు

నిడదవోలు: పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా యోగ అసోసియేషన్, రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నారు. దీనిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పోటీలను ప్రారంభించనున్నారు. అనంతరం ఆయన బహుమతులు అందజేస్తారు.

### అనంతపల్లిలో పొలంబడి

నల్లజర్ల: అనంతపల్లిలో పొలంబడి ఐదో వారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతులకు పొలం పరిసరాలపై అవగాహన కల్పించారు. మిత్ర పురుగులు, శత్రు పురుగులు, తెగుళ్లు, పంటల సంరక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్, డీఆర్సీ ఏడీఏ జ్యోతిర్మయి, ఏఓ వెంకన్నబాబు, వీఏఏలు, వీహెచ్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

### సారా కేసులో ముగ్గురి అరెస్టు

దేవరపల్లి: గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో సారా కేసుల్లో ముగ్గురు ముద్దాయిలను గురువారం అరెస్టు చేసినట్టు దేవరపల్లి ఎస్‌ఈబీ స్టేషన్ సీఐ డి.సుధ తెలిపారు. గోపాలపురం మండలం గోపవరంలో గుడ్ల నాగేశ్వరరావు వద్ద నుంచి 5 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు.. దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో తంగెళ్ల కోటేశ్వరరావు వద్ద నుంచి మూడు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని, పాత కేసుల్లో పరారీలో ఉన్న గుత్తుల పోసియ్యను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించినట్టు ఆమె తెలిపారు.

### బైక్ చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

నిడదవోలు రూరల్: బైక్ చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ గురువారం తెలిపారు. రావిమెట్ల గ్రామంలో ముంగర సత్యనారాయణకు చెందిన ఇంటి వద్ద ఈనెల 16న పల్సర్‌బైక్ అపహరించేందుకు ప్రయత్నిస్తున్న మండపేటకు చెందిన ఆలపర్తి అప్పారావును పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అప్పారావును అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చినట్టు ఎస్సై పేర్కొన్నారు.

### కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని ఢీకొన్న లారీ

గోపాలపురం: లారీ అదుపుతప్పి దుర్గాదేవి ఆలయాన్ని ఢీకొన్న సంఘటన గురువారం గోపాలపురం కొయ్యలగూడెం రోడ్డులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం నుంచి రాజమండ్రి వెళుతున్న లారీ గోపాలపురం శివారులో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వేగంగా వచ్చి కనకదుర్గ అమ్మవారి ఆలయం వెనుక భాగాన్ని బలంగా ఢీకొంది. ఆలయం దెబ్బతింది. లారీ డ్రైవర్ మద్యం తాగి స్పృహ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ఏఎస్‌ఐ కె.శోభనాద్రి తెలిపారు.

# మోగనున్న పెళ్లి బాజాలు

- రేపటి నుంచి ప్రారంభంకానున్న శుభ ముహూర్తాలు
- వివిధ రంగాలకు ఉపాధి



కొవ్వూరు: రెండు నెలల విరామం అనంతరం మళ్లీ పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆషాఢ మాసం, అధిక శ్రావణ మాసం సందర్భంగా జూన్ 19 నుంచి శుభ ముహూర్తాలకు బ్రేక్ పడింది. ఈనెల 17వ తేదీ నుంచి శ్రావణ మాసం ప్రారంభమైంది. దీంతో మళ్లీ ఈ నెల 19 నుంచి డిసెంబర్ వరకూ వరుస ముహూర్తాలున్నాయి.

**శ్రావణ మాసం ప్రారంభం**

గడచిన రెండు నెలల నుంచి పెళ్లిళ్లు, శంకుస్థాపనలు, గృహప్రవేశాలు నిలిచిపోయాయి. ఆషాఢం, అధిక శ్రావణ మాసాల్లో గ్రహ స్థితి, తిథులు, నక్షత్రాలు వంటివి అనుకూలించవని పండితులు చెబుతున్నారు. దీంతో ఈ రెండు మాసాల్లో కేవలం శీమంతాలు, బాల సారె, అన్నప్రసన, నూతన వ్యాపారాల ప్రారంభం వంటివి మాత్రమే నిర్వహించుకోవచ్చునని పండితులు చెబుతున్నారు. నిజ శ్రావణ మాసం గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ నెలంతా శుభదినాలు ఉన్నప్పటికీ తొమ్మిదిన బలమైన ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. మళ్లీ వచ్చే నెల 15వ తేదీ నుంచి అక్టోబర్ 14 వరకూ భద్రపద మాసం శూన్యం మాసం కావడంతో మళ్లీ పెళ్లిళ్లకు బ్రేక్ పడునుంది. అక్టోబర్ 15వ తర్వత డిసెంబర్ వరకూ మూడు నెలల పాటు శుభకార్యాలకు అనువైన రోజులున్నాయి. ఆశ్వీజం, కార్తీకం, మార్గశిర మాసాల్లో శుభకార్యాలకు అనువైన రోజులున్నాయని పండితులు చెబుతున్నారు.

**వ్యాపారాల జోరు**

రెండు నెలల విరామం అనంతరం మళ్లీ పెళ్లిళ్ల సందడి మొదలైంది. శుభ లేఖ ముద్రణ నుంచి కల్యాణ వేదికలు, మండపాలు, టిప్‌టాప్, డేకరేషన్, లైటింగ్ పూలు వ్యాపారాలు, క్యాటరింగ్, పురోహితులు, బ్యాండ్, సన్నాయి మేళం, ఆర్కెస్ట్రాలు, కిరాయి కార్లు, వంట వాళ్లు, వస్త్ర దుకాణాలు, బంగారం, వెండి అమ్మకాలకు డిమాండ్ పెరగనుంది. ఆయా రంగాలపై ఆధారపడిన వందలాది మంది కార్మికులకు ఉపాధి లభించనుంది. డివిజన్‌లో సుమారు 50కి పైగా చిన్న, పెద్ద కల్యాణ మండపాలున్నాయి. ఇప్పటికే అన్నీ కల్యాణ మండపాలు బుకింగ్ అయిపోయాయి.

**నిర్మాణ రంగానికి ఊతం**

జగనన్న కాలనీల్లో కొత్తగా ఇళ్ల నిర్మాణ పనులకు ముహూర్తాలు లేక ఇళ్ల నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇప్పటి నుంచి జోరందుకోనున్నాయి. రెండు నెలలు పనులు వాయిదా వేసుకున్న వారు పనుల్లో నిమగ్నంకానున్నారు.

**అన్ని మంచి రోజులే**



శ్రావణమాసమంతా శుభకార్యాలకు అనువైన రోజులే. ఈ నెలంతా మంచి ముహూర్తాలు ఉన్నాయి. వచ్చే నెల భద్రపదం శూన్యం మాసం. ఈ నెలలో ఏవిధమైన పెళ్లిళ్లు, గృహా ప్రవేశాలు, శంకుస్థాపనలు చేసుకోకూడదు. మళ్లీ అక్టోబర్ 15 నుంచి డిసెంబర్ వరకూ మంచి రోజులే. డిసెంబర్ చివరి నుంచి జనవరిలో పుష్య మాసం మళ్లీ శూన్య మాసం వస్తుంది. కావున పెళ్లిళ్లకు ఈనెల అనుకూలమైన రోజులున్నాయి. కుదరని వాళ్లు ఆశ్వీజ, కార్తీక, మార్గశిర మాసాల్లో నిర్వహించుకోవచ్చు.

–వారణాసి హనుమంత శర్మ, రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ పురోహిత సంఘం, కొవ్వూరు

# అర్హతే ప్రామాణికంగా పథకాలు

- హోమ్ మంత్రి తానేటి వనిత
- పట్టణంలోని 2వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం



వార్డు ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పట్టణంలో రెండోవార్డులో గురువారం రాత్రి నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి గడచిన నాలుగేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని గురించి వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల కోసం కృషి చేస్తున్న సీఎం జగనన్నను అందరూ ఆశీర్వదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వార్డు నాయకులు నేతల వెంకటేష్, మాసా ఆనంద్, వేము వెంకట రత్నం, కొణతం శేషగిరి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీ దేవి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, నగళ్ల పాటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పరామర్శ

చాగల్లు: కలవలపల్లి గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు గూడపాటి శివన్నారాయణ (శివ)ను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర హోమంత్రి, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత గురువారం పరామర్శించారు. ఇటీవల శివ తండ్రి గూడపాటి కృష్ణారావు(75) అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. హోం మంత్రి శివ స్వగృహానికి వెళ్లి కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్కూరి దొరయ్య, ఆత్మ చైర్మన్ గండ్రోతు సురేంద్రకుమార్, పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, లకంసాని సూర్యప్రకాశరావు, ప్రత్తిపాటి రామచంద్రరావు, కొండేపాటి హరినాథ్, యర్లగడ్డ జోషి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరు: తొగుమ్మిలో వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిపాటి సుబ్బారావు కుటుంబాన్ని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత గురువారం పరామర్శించారు. ఇటీవల ఆయన తల్లి సూర్యకాంతం మృతి చెందారు. మంత్రి ఆయన ఇంటికి వెళ్లి తన సానుభూతిని తెలియజేసి, సూర్యకాంతం చిత్ర పటానికి పూలు వేసి నివాళి అర్పించారు. స్థానిక ఉపసర్పంచ్ ఉప్పులూరి సూరిబాబు,మద్దిపాటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ అరుగోలను రాజు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన



రుడా లైటింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న రుడా చైర్మన్ షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు

నల్లజర్ల: రుడా ఆధ్వర్యంలో రూ.1.34కోట్లతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు గురువారం మధ్యాహ్నం రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకుస్థాపన చేశారు. నల్లజర్లలో సర్పంచ్ పల్లి జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రుడా వైస్ చైర్మన్ బి.బాలస్వామి, సెక్రటరీ శైలజవల్లీ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.చంద్రశేఖర్, ఏఈ దుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, ఎంపీటీసీ మేణ్ని వెంకటలక్ష్మి, సొసైటీఅధ్యక్షుడు కారుమంచి రమేష్, మద్దిపాటి ప్రసాద్, మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, కండెపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ సారథులకు బీమా సౌకర్యం**

ప్రభుత్వం మండల జేసీఎస్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో అచ్చన్నపాలెం కాకర్ల వారి కల్యాణ మండపంలో బీమా కోసం పేర్ల నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గన్నమని వెంకటేశ్వరావు(జీవీ), కారుమంచి రమేష్, బంక అప్పారావు, చెలికాని రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేలివెన్ను లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



వేలివెన్నులో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న సభ్యులు

ఉండ్రాజవరం: వేలివెన్నులో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈడుపుగంటి వెంకటరామారావు, సెక్రటరీగా కోడవలి రవికుమార్, ట్రెజరర్‌గా బలభద్ర భాస్కర గుప్త, సభ్యులుగా బలుసు కృష్ణ, పచ్చిపులుసు శ్రీనివాసరావు, పచ్చిపులుసు బుజ్జి, చిట్టూరి సూర్యనారాయణ, బూరుగుపల్లి శ్రీనివాసులు ఎన్నికైయ్యారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

గోపాలపురం: ఈనెల 19వ తేదీన జరిగే వార్డు సభ్యుల ఉప ఎన్నికల ప్రచారం గురువారంతో ముగిసింది. గోపాలపురం పంచాయతీ పరిధిలోని 12, 16 వార్డులకు జరగనున్న ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన పార్టీలు పోటీలో ఉన్నాయి. శనివారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఎన్నికల పోలింగ్, రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.శోమశేఖర్ తెలపారు. గోపాలపురం 12, 16 వార్డులలో వైఎస్సార్ సీపీ నాయకులు శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమాప్రభ, సొసై చైర్మన్ కూసం రామమోహన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, వింత అమరప్రసాద్ రెడ్డి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: దమ్మెన్ను గ్రామ పంచాయతీలో జరిగే 9 వార్డు ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల ప్రచారం గురువారంతో ముగిసింది. కోడవటి సూరిపండు, మట్టపర్తి అచ్చుతరామయ్య ఇద్దరూ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. సూరిపండు తరుపున సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు గెడ్డం రామకృష్ణ ప్రచారం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి



సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

నిడదవోలు: ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిడదవోలు పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ నిడదవోలు పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గురువారం నిడదవోలు పట్టణంతో పాటు నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల వైఎస్సార్ సీపీ నాయకులతో సమీక్షించారు. గ్రామాల వారీగా, పట్టణంలో వార్డుల వారీగా నాయకులతో చర్చించారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నిడదవోలు విచ్చేస్తున్నారన్నారు. బహిరంగ సభ ఏర్పాట్లు, సీఎం రోడ్ షోపై చర్చించారు. సభకు వచ్చే పార్టీ శ్రేణులు, మహిళలకు ఎక్కడా లోటు పాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూరిందన్నారు. నాయకులందరూ సమన్వయంతో సీఎం పర్యటన ఏర్పాట్ల బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పార్టీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీపీ కార్పొరేటర్ ప్రసాద్, పెరవలి మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, జిల్లా రైతు సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జిల్లా పక్స్‌బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్కే వజీరుద్దీన్, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యె సూర్యరావు, మున్సిపల్ వైస్ చైర్‌సర్పర్స్ గంగుల వెంకటలక్ష్మి, ఎలగడ బాలరాజు, శాలివాహన సంఘ రాష్ట్ర డైరెక్టర్ భద్రయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టి రాంబాబు తదితరలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి



పట్టణ వాసులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పట్టణంలో గడప గడపకూ మన ప్రభుత్వం

నిడదవోలు: సంక్షేమ పథకాల అమలుతోనే రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలో 14వ వార్డులో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుతం జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం, తం, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదన్నారు. తీరుగూడెంలో ఉన్న టిడ్కో గృహాలను త్వరలో లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. వార్డులో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో కలిసి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్‌సర్పర్స్ గంగులు వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు బిర్రె పార్వతి, కామిశెట్టి సత్యనారాయణ, కొత్తపల్లి సుప్రియ, ఎండీ షకీరాబేగం, చిలకల శారదా దేవి, ముంగండి మాణిక్యమాల, దాకే అనిల్‌కుమార్, గోపిరెడ్డి శ్రీనివాస్, అహ్మదున్నీషాబేగం, మున్సిపల్ కమిషనర్ పద్మావతి, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

# భూమి వివరాలు ఆన్‌లైన్‌లో లేవు



గోపాలపురంలో భూమి రికార్డులు చూపుతున్న రైతు బ్రహ్మానందం

గోపాలపురం: పాసు పుస్తకాల్లో భూమి ఉంది కానీ ఆన్‌లైన్‌లో భూమిని తొలగించారంటూ గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన దుగ్గిరాల బ్రహ్మానందం వాపోయాడు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో 40సెంట్లు భూమిని ఆన్‌లైన్‌లో వేరే పేరుతో రెవెన్యూ అధికారులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత వీఆర్వో, తహసీల్దార్ వద్దకు నాలుగు నెలలుగా తిరుగుతున్నా సమాధానం చెప్పడం లేదని తెలిపారు. తనకు రికార్డు ప్రకారం పాసు పుస్తకాల్లో భూమి ఉందని ఆన్‌లైన్‌లో తొలగించారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ బి.రవీంద్రనాథ్‌ను వివరణ కోరగా నాలుగు నెలల క్రితం రైతు దుగ్గిరాల బ్రహ్మానందానికి సంబంధించిన రికార్డులు తీసుకురమ్మని చెప్పామని ఆయన తీసుకు రాలేని కారణంగా ఆలస్యమైందన్నారు. ఇప్పటికైనా తనకు గత రికార్డులు పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పేర్లను పరిశీలించి తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సూపర్‌వైజర్‌ను విచారించిన అధికారులు



అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ చేస్తున్న అడిషనల్ సీడీపీఓ పద్మావతి, సివిల్ సప్లయ్ డీడీ కృష్ణారావు

పెరవలి: ఖండవల్లి అంగన్‌వాడీ కేంద్రాల నుంచి రేషన్ సరుకులు తీసుకెళుతుండగా పట్టుబడిన సూపర్‌వైజర్ వనజాక్షిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారించారు. గురువారం ఉదయం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-23లో అడిషనల్ సీడీపీఓ యుపీ పద్మావతి, సివిల్ సప్లయ్ డీడీ కృష్ణారావుల పర్యక్షేణలో వనజాక్షిని, అన్ని అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందిని విచారించి పూర్తి వివరాలు రాబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెలా రేషన్ సరకులు పట్టుకెళ్లడం వాస్తమమేనని విచారణ తేలిందన్నారు. ఇందుకు బాధ్యులపై 6ఏ కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. ఈ విచారణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్వో సుబ్బారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

# మోటారు పాడై పంటలకు అందని సాగునీరు

తాళ్లపూడి: తాడిపూడి ఎత్తిపథకం పరిధిలోని పంట చేలకు నీరందక ఎండి పోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రైతులు ఎత్తిపోతల పథకం వద్ద ఆందోళనకు దిగారు. మండలంలోని పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం, అన్నదేవరపేట పరిధిలోని సుమారు 500 ఎకరాలకు స్టేజ్-1 మోటారు ద్వారా నీరు సరఫరా అవుతుంది. మోటారు కాలిపోవడంతో నీరు పరఫరా ఆగిపోయిందని, 15 రోజులుగా పంటలకు నీరందడంలేదని ఆవేదన చెందారు. అయితే ఎత్తిపోతల పథకం నిర్వహణ కాంట్రాక్టరు నిర్లక్ష్యంగా ఉన్నారని, తాము ఇక్కడికి వస్తేగాని మోటారు పాడైందని చెప్పలేదని రైతులంటున్నారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని రైతులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అనపర్తి ప్రసాద్, గెండెమోగుల రాంబాబు, శీలబోయిన సత్యనారాయణ, దుగ్గిరాల శ్రీనివాస్, పి సుబ్బారావు, గుడ్ల సాయిబాబా తదితరులున్నారు.

# బ్యాడ్మింటన్‌లో విద్యార్థికి కాంస్య పతకం



కాంస్య పతకంతో లంకపల్లి నాగూర్ మీరా సాహెబ్

ఉండ్రాజవరం: ఆంధ్రప్రదేశ్ 6వ పారా బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్-2023లో వేలివెన్ను శశి విద్యాసంస్థలకు చెందిన లంకపల్లి నాగూర్ మీరా సాహెబ్ కాంస్య పతకం సాధించాడు. ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఈనెల 15వ తేదీన మురళీకృష్ణ బ్యాడ్మింటన్, స్పోర్ట్స్ అరెనా వారు విశాఖపట్నం రైల్వే కాలనీలోని రైల్వే ఇండోర్ స్టేడియంలో ఈపోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన సాహెబ్‌ను గురువారం శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ తదితరులు అభినందించారు.

## ఓటర్ల నమోదుపై సమీక్ష

నిడదవోలు రూరల్: ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తహసీల్దార్ ఎం.గంగరాజు తెలిపారు. నిడదవోలు తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల పరిశీలన ప్రక్రియపై బీఎల్వోలతో గురువారం ఆయన సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ నిడదవోలు మండలంలో 70 శాతం ఓటర్ల సర్వే పూర్తి చేశామని చెప్పారు. ఓటర్ల జాబితాలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా అందజేత

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం గ్రామానికి చెందిన దాపర్తి ప్రకాష్ చౌదరి(39) గుండెనొప్పితో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, పార్టీ నాయకులు తదితరులు మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయం రూ.10 వేలు అందించారు.

## ఈ-పంట నమోదు పరిశీలన

చాగల్లు: ఖరీఫ్ఫక్ష సాగు చేసిన ప్రతి రైతూ ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.వేణుగోపాలకృష్ణ సూచించారు. గురువారం ఋయన పలు గ్రామాల్లోని ఆర్బీకేలను సందర్శించి అనంతరం ఈ-క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రాయితీలు, పంట నష్ట పరిహారాలు వంటివి వర్తిస్తాయన్నారు.

## పాఠశాల తనిఖీ

చాగల్లు: చంద్రవరంలో ప్రాథమిక పాఠశాలను(స్పెషల్) ఎంఈఓ-1 వి.ఖాదర్‌బాబు గురువారం సందర్శించారు. విద్యార్థుల హాజరు, పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వంట నిర్వాహకులు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాలు అందించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్‌ఎం లక్ష్మణరావు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నిడదవోలు రూరల్: గూడ్స్ వ్యాన్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైనట్టు సమిశ్రగూడెం ఎస్సై సుభానీ గురువారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరావరానికి చెందిన బాలెం సూర్యచంద్రరావు ఈనెల 16న బైక్‌పై మునిపల్లి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పురుషోత్తపల్లి సబ్‌స్టేషన్ వద్ద ఎదురుగా వస్తున్న గూడ్స్ వ్యాన్ ఢీకొట్టింది. దీంతో సూర్యచంద్రరావుకు తీవ్రగాయాలైయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో గూడ్స్ వ్యాన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.